రిజిస్టర్డ్. నెం. బి/ఎన్ 18
ఏడు ప్రతి 50 పైసలు
శుక్రవారం 6-10-1978

మీ ఆధునిక రైసుమిల్లుల
రబ్బరు షెల్లర్లకు
—అత్యధిక దిగుబడులకు—
RAWAL (BOMBAY)
"రావల్"
కంపెనీ కంపెనీవారి
రబ్బరు రోలర్లనే వాడండి.
డిస్ట్రిబ్యూటర్స్
సాధు నారాయణరావు & కో
సంతపేట (ఫోన్ 929) నెల్లూరు

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు
సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరి శ్రీరామమూర్తి సంచిక 40

నెల్లూరు
శ్రీనివాసమహల్ లో
2-9-78 నుండి ప్రతిరోజు
11-30 నుండి 2 గంటలవరకు
ఒక హిందీచిత్రం
ప్రదర్శింపబడును
- డిస్ట్రిబ్యూటర్స్ -
రాజశ్రీ (ప్రై) లిమిటెడ్
విజయవాడ.

# వెంగళరావు పునఃప్రవేశం?- లచ్చన్న కువ్యతిరేకత

(మా హైదరాబాదు విలేఖరి)

రాష్ట్ర రాజకీయాలు మున్ముందు మంచి మలుపులుతిరిగే సూచనలు, పోరాటములలో వచ్చే సూచనలు కనపడుతున్నాయి ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డికి ప్రతిపక్షాలన్నీ కలిసి సమైక్య ప్రతిఘటనను రూపొందించే సూచనలు కూడా వినబడుతున్నాయి. ఏమైనా చెన్నారెడ్డిగారు అప్రమత్తంగా వుండవలసిన సమయం ఆసన్నమవుతున్నదేమోననిపిస్తుంది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మళ్ళీ రాజకీయరంగంలో వికసించే అవకాశాలు కనుపిస్తున్నాయి. విమద్ లాల్ కమీషన్ రిపోర్టుకోసం ఎదురుచూస్తున్నట్లుంది. అది రావడమే తడవుగా ఆయన జిల్లాలమీద పడవచ్చు. ఏ వెంగళరావుతో అయితే విభేదించి, ఆయన మంత్రివర్గంనుండి వైదొలగి, ఆయనను దుమ్మెత్తి

–తరువాయి 8 వ పేజీలో



2 వ తేది కొవ్వూరు తాలూకా దవటపుత్తేకులో ఆర్. టి. సి. బస్సుకు రెవిన్యూమంత్రి జనార్దనరెడ్డి రిబ్బన్ కత్తిరించి, ఆ బస్సులోనే ప్రయాణిస్తున్న దృశ్యం. ఆయనప్రక్కన ఎమ్మెల్యే పెళ్ళకూరు, ఆర్. టి. సి. జిల్లామేనేజరు సి హెచ్. వి. సుబ్రహ్మణ్యం.

విజయదశమి శుభాకాంక్షలతో

# లూనా మోపెడ్ T.S.

మోపెడ్స్ లో అత్యంత శ్రేష్ఠమైనది

ప్రత్యేక లక్షణములు:

1. పెట్రోలు తక్కువ ఖర్చు-కాపాడబడ్డది ఎక్కువ. 1 లీటరు పెట్రోలుకు 60 కి. మీ. నడుచును
2. దృఢమైన షాక్ అబ్జార్బర్సుతో నిర్మించబడి ప్రయాణ సౌఖ్యము కలిగించును
3. అందమైన, ఎత్తయిన హ్యాండిల్ బారు నడుపువారికి అనుకూలముగా మార్చుకొను పద్ధతిలో అమర్చబడినది.
4. స్పీడా మీటరుతోబేర్చి కాంతివంతమైన లైటు అమర్చబడినది.
5. అదనముగా 20 కి. మీ. వెళ్ళుటకు సహాయపడు రిజర్వు ప్యూయల్ కాక్ అమర్చబడినది.
6. మరింత సుఖముగా వుండుటకు విశాలమైన ప్రత్యేక సీటుగలది
7. స్టీరింగు లాక్ అమర్చబడినది.
8. ఆకర్షణీయమైన రంగులలో వెంటనే పొందండి.



ధర: టాక్సులతోకలసి
రూ. 2497 లు మాత్రమే

— కాంటాక్టు —

గ్రామ్సు: ఎస్కార్టు సేల్

ఆఫీసు ఫోను: నెం 634
నివాసం: ఫోను నెం. 1704

గోల్డ్ ఫీల్డ్స్

(అథరైజ్డు డీలర్సు: నెల్లూరు, ఒంగోలు, చిత్తూరు మరియు కడపజిల్లాలకు)

నెం. 6 పాతపోస్టాఫీసురోడ్డు

నెల్లూరు-524003

# పేరుకు అప్పర్ ప్రైమరీస్కూలు- ఉండేది ఇద్దరే ఇద్దరు టీచర్లు!

కావలి తాలూకా మనుబోలుపాడునుంచి ఒక లేఖలో వివరిస్తూంది, వినండి చెప్తులారా—

ఆ ఊర్లోనట ఒక అప్పర్‌ప్రయిమరీ స్కూలుందట. అందులో ఆరు తరగతు లున్నాయట. లెక్కాదార ప్రకారం ఉండా ల్సిన ఏడో తరగతి సైతం ఏమవుత్తం చేమో తెలియదుగాని, ఇప్పుడుమాత్రం ఆ ఆరు తరగతులకూ భోధన చేకోవన దిగేడు స్తున్నాయని ఒకానొక పాఠకుడు వర్ణిస్తు న్నాడు. సదరు ఏడ్పుకు కారణమేమి టయ్యా అంటే, టీచర్ల కొరతట! ఆరు తరగతులు తీరుగా జరగాలంటే ఎందరు టీచర్లుండాలి? - ఆ లెక్కపక్కలు అటుం చండిగాని, ప్రస్తుతం సదరు మనుబోలు పాడు అప్పర్‌ప్రయిమరీ స్కూలనబడే భాగ్యారకబొంతల కర్మాగారంలో ఉన్న ఉపాధ్యాయులుమాత్రం ఇద్దరంటే ఇద్దరే! ఇద్దరు టీచర్లు ఆరు తరగతులకు చెప్పా లంటే ఒక్కొకరు 'త్రిముఖ' ప్రజ్ఞాశాలురు కావాలి. మనకు బహుముఖ ప్రజ్ఞాశాలురైతే వున్నారుగాని, లెక్కపెట్టినట్టు త్రిముఖ ప్రతి భావంతులుంటూ లేరుకదా?

ఆ పాఠశాలకు ఈ టీచర్ల కరువు మూడేళ్ళుగా వుందట. ఇన్నేళ్ళుగా ఆ ఇద్దరుటీచర్లు ఎట్లానెట్టుకొస్తున్నారో ఆశ్చ ర్యంగానేవుంది. ఐనా ఆ గ్రామస్థు లిన్నాళ్ళు నిమ్మకునీరెత్తినట్టు ఎట్లావుండ గల్గారో మరీ ఆశ్చర్యం!

ఒక్క మనుబోలుపాడు అప్పర్‌ప్రయి మరీ స్కూలేకాదు; జిల్లాలోని అనేక ప్రాథ మికోన్నత పాఠశాలలస్థితి ఇట్లాగేవుంది జిల్లాలో 194 అప్పర్‌ప్రయిమరీ స్కూళ్ళు న్నాయి. నిరుటి లెక్కలప్రకారం ఆ స్కూళ్ల లోని విద్యార్థులసంఖ్య 43,069. ఈ సంవ త్సరం ఆ అంకె మరికొంత పెరిగుం టుందేగాని తరగదు. పేరుకు స్కూళ్ళేం.

## జిల్లావార్తలు

స్కూలుంటే భవనం వుండదు; భవనం వుంటే టీచర్లుండరు. టీచర్లుంటే నల్లబల్ల, బెంచీలు వుండవు. ఇట్లాంటి స్కూళ్ళు ఎందుకో, వాటివల్ల ఏమిప్రయోజనమో అర్థంకాదు తెలివితేటలతో రాణించాల్సిన పిల్లకాయల్ని ఎందుకూ పనికిరాని దద్దమ్మ మ్మలుగా చేస్తున్నాయా అనకొంటున్నాం.

ఐనా టీచర్లు లేకపోవడమేమిటండీ? బి. ఇడి, ఎం. ఇడి పాసైనవాళ్ళ పట్టాలు పట్టుకొని వీధులు సర్వే చేస్తున్నారే; టీచర్ల కరువెట్లా వచ్చిందండీ ఈ పాఠశాలలకు? భవనాలకు నిధులు లేవన్నా అర్థంచేసుకో గలం, బెంచీలు గించీలకు డబ్బులేదన్నా సరిపెట్టుకోగలం; కానీ టీచర్లులేరనేకారణం కారణమేకాదు. టీచర్లు లేరనేకొరత ఏ పాఠశాలకూ ఉండకూడదు. బోలెడంత మంది నిరుద్యోగ ఉపాధ్యాయులుండగా, టీచర్లు లేకపోవడమేమిటి? నవ్విపోతారు! జిల్లాలో ఇటువంటి రోగగ్రస్త పాఠశాల లన్నిటిమీదా డి. ఇ. ఓ. శ్రద్ధతీసుకొని, వాటిజబ్బు వెంటనే నయంచెయ్యాలి.

### పొంగూరుకు టీచర్ల కొరత

దాదాపు 160 మంది విద్యార్థులున్న ఆత్మకూరుతాలూకా పొంగూరు ప్రాథమి కోన్నత పాఠశాలలో ఒక సంవత్సరం నుండి హిందీపండిట్ పోస్టు, 8 నెలలనుండి బి. యి. డి. పోస్టు ఖాళీగా వున్నవని ఆ ఊరి మునసబు శ్రీ పి. బలరామరెడ్డి వ్రాస్తు న్నారు. అంతేగాక ఒక సెకండరీగ్రేడు టీచరు 6 నెలల నుండి, మరొకరు ఒకటి న్నర నెలనుండి లీవులోవున్నారట. ఈ పరిస్థితిని తట్టుకొనేందుకు తాత్కాలికంగా నయినా ఒకటీచరును పంపమని ఆత్మ కూరు డి. డి. ఓ. కు ఎన్నివిజ్ఞప్తులుచేసినా ఫలితంలేదట.

ఒక్క పొంగూరులోనేకాదు, తదితర గ్రామాలలోకూడా పరిస్థితి ఇట్లాగే ఉంది. ఒకవైపు ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజీలలో నిరుద్యోగులుగా ఉన్న టీచర్ల సంఖ్య రోజు రోజుకూ పెరిగిపోతుంది. కనీసం తాత్కాలి కంగానయినా వారిని నియమించకూడదా?

### చెన్నూరు చేనేత

చెన్నూరు చేనేత ఉత్పత్తి సహకార సంఘం ఎన్నికలు 28 తేదీ జరిగాయి.

—కొరవ 6 వ పేజీలో

# ఉన్నమాట—

## శాసనసభ్యులు- సామ్రాజ్యాలు

3 తేది ఒక అప్పుల పంపకం సభలో ఒక శాసనసభ్యుడు అక్షరలక్షలుచేసే ఒక మాట అన్నాడు. మంత్రి జనార్దన రెడ్డి పాల్గొన్న సభ అది.

"మేమంతా ఒకపార్టీకి చెందినవాళ్ళం. మా సిద్ధాంతం ఒకటే మానాయకుడొకరే. ఆ పార్టీకి చెందిన శాసనసభ్యులమైన మే మందరం ఒకటే. నేను మీశాసన సభ్యు ణ్ణని, ఆయన కాదనే భేదభావం వుండ వలసిన అవసరం లేదు. మీకేదైనా పని వుంటే అధికార్లవద్దకుపోవలసిన అవసరం వుంటే మాలో ఎవరినైనా వుపయోగించు కోండి. మీసేవకై మేమెప్పుడూసిద్ధమే"

—ఇవీ ఆ శాసనసభ్యుని పలుకులు. ఈమాటలు వింటున్నపుడు నాకు మహదా నందం కల్గింది. మన శాసనసభ్యుల కొందరిలోనైనా ఇటువంటి విశాల దృక్పథము, ఉదాత్తవైఖరి వుండడం సంతోషించి తీరవలసిన విషయమే.

ఇట్లా ఎందుకు అనవలసివస్తున్నదంటే ఇటీవల ఒక అవాంఛనీయమైన పద్ధతి రాజకీయాల్లో చోటుచేసుకొంటున్నది. ఒక శాసనసభ్యుడుంటే ఆ నియోజక వర్గానికి తాను సర్వాధికారి ననుకొంటున్నాడు. ఆ నియోజకవర్గంలో తన ఎదురు లేకుండా, తన సమ్మతి లేకుండా ప్రకృతికూడా ప్రవ ర్తించకూడదనుకొంటున్నాడు. ఆ రాజ్యంలో తనమాట శిలాశాసనంగా చెలా మణి కావాలనుకొంటున్నాడు. అధికారు లందరూ తనమాట జవదాటకూడదనుకొం టున్నాడు. తనకు ఇష్టులైనవారు తప్ప, ఇతర ప్రజలకు పుట్టగతులుండకూడదను కొంటున్నాడు. అందరూ తనకు దాసోహం కావాలను కొంటున్నాడు. ఒక్కమాటలో చెప్పాలంటే ఆ నియోజకవర్గానికి తానొక సార్వభౌముణ్ణని అతని వుద్దేశ్యం.

### యథార్థవాది

శాసనసభ్యుడనేవాడు ఇటువంటి ఊహాస్వర్గంలో విహరించడంలో ఆశ్చర్యంలేదు. పదవి, అధికారం అంటే దానిరుచి, దానిమత్తు అటువంటిది! కాని మంత్రులనేవాళ్ళు కూడా ఆధోరణికి దోహదమిస్తుండడం ఆశ్చర్యమే కాదు, ఆవేదనాస్పదం కూడా. మొన్నొక పౌరుడు ప్రేమాభిమానాలతో ఒక మంత్రిగారిని తనవూరికి పిల్చి గౌరవించాలని ఆహ్వా నిస్తే, శాసనసభ్యుడికి చెప్పావా అని ఆయన ఎదురుప్రశ్న వేయడం ఈ 'యథార్థవాది' చెవినబడింది; చాలవిచారం కలిగింది. శాసనసభ్యుడికి వ్యక్తిగతంగా కాని, మరొకకారణం వల్లగాని ఓహితం కాని వ్యక్తి. అతని అనుమతి లేకుండా మంత్రివద్దకు పోయే అర్హత లేదా? దేం

—కొరవ 6 పేజీలో


## చిన్నరైతులకు పెద్దఎత్తున సహాయం

ఈనాడు మన సన్నకారు రైతులు అభివృద్ధిచెందుతున్న మన ఆర్థిక వ్యవస్థలో కీలకపాత్ర వహి స్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో యిప్పుడు అమలులోవున్న సన్నకారు రైతుల అభివృద్ధిసంస్థ కార్య క్రమాలు లాభసాటిగాని రైతులు, వ్యవసాయ కూలీల పథకం, పశుపోషణ కార్యక్రమాలు ఇవన్నీ సమాజంలోని బలహీనవర్గాలకుచెందిన రైతులు సన్నకారురైతుల సంక్షేమానికి ఉద్దే శించబడినాయి.

1978 జనవరి ఆఖరునాటికి సన్నకారు రైతుల అభివృద్ధిసంస్థవారు అన్నివిధాల సహాయం అందజేయడానికి 6.58 లక్షలమంది రైతులను గుర్తించారు. క్షామ పీడిత ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమం అమలునిమిత్తం జిల్లాలో 1974-75 నుంచి 1977-78 మధ్యకాలంలో రూ. 22-54 కోట్ల మొత్తం సహాయక గ్రాంటుగా యిచ్చారు.

తత్ఫలితంగా చెరువులు, బావులు, అడవుల పెంపకం, పాడిపశువుల పంపిణీవంటి కార్యక్రమాల అమలులో ప్రోత్సాహకరమైన ఫలితాలను సాధించాం. ఇందువల్ల విస్తరిస్తున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో సన్నకారురైతుల కీలకపాత్ర వహించగలుగుతున్నారు.

డైరెక్టరు,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార, పౌరసంబంధశాఖ, హైదరాబాదు.

19/78-79



## నెల్లూరులో డా. రాజమన్నార్ హాస్పిటల్ చూచారా!

తాజ్‌మహల్ లాగుందా!

ఎందుకంటే

వాళ్ళు వాడింది

Janathacem

పెయింట్

— కిలో రూ 3 లు మాత్రమే —

తయారుచేయువారు:

Limenaph Chemicals
RAJAPALAYAM



# డెల్టా ఆధునికీకరణ

నెల్లూరు డెల్టా కాలువల వ్యవస్థను సోమశిల ప్రాజెక్టులో భాగంగా ఆధునికరణ గావించాలని ప్రభుత్వాన్ని కోరుతూ 3 తేది జరిగిన జిల్లాపరిషత్తు సమావేశం తీర్మానించింది. దీనితోపాటు అన్నిరూరు తాలూకాలో సోమశిల క్రిందకువచ్చే కాలువల వ్యవస్థనుకూడా పునర్నిర్మించాలని అదే తీర్మానంలో జిల్లాపరిషత్తు కోరింది. ఇది ప్రభుత్వం తక్షణం పరిశీలించి దృష్టి కేటాయించవలసిన అత్యవసర సమస్య అని మా అభిప్రాయం.

సోమశిల ప్రాజెక్టు నిర్మాణం శరవేగంతో జరుగుతున్నట్లు వింటున్నాము. అది ఊహించినదానికంటే ముందే పూర్తి కావచ్చునంటున్నారు. 1981లో ప్రాజెక్టు నుండి నీరు వదలబడుతుందని చెప్తున్నారు. ఇది ఎంతైనా ముదావహమైన విషయం. సోమశిల నిర్మాణంలో దశలంటూ లేవని, ఆకార్యక్రమం తుదివరకు నిరాఘాటంగా జరుగుతుందని ఇంజనీర్లు ప్రకటిస్తున్నారు. ఇదెంతో హర్షణీయాంశమే. కాని సోమశిల నీరు ప్రథమంగా ఉద్దేశించబడింది ప్రస్తుతపు డెల్టాకు నమ్మకంగా నీటిపారుదల వసతి కల్పించడానికే అంటే 1981 కల్లా వ్యవస్థకం కోసూరు, నెల్లూరు తాలూకాలలోని డెల్టా భూములు సోమశిల నీటిని అందుకోవలసి వుంది. దానికి తగినట్లు కాలువల వ్యవస్థ వున్నదా అనేది ప్రశ్న. లేదనేదని నిస్సంశయంగా చెప్పవచ్చు.

నెల్లూరు ఆనకట్ట నిర్మించబడి నూటఇరవై యేళ్ళయింది సంగం ఆనకట్ట ఆరంభించి డెబ్భై యేళ్ళు దాటింది. ఈ రెండు ఆనకట్టల క్రింద 78 వేల హెక్టార్ల మాగాణికి సరిపోయేట్లు ఆనాడు కాల్వల కల్పకం, తూముల నిర్మాణం జరిగింది. కాని ఆ విస్తీర్ణం ఈనాడు రెట్టింపు

జమీన్ రైతు

అయింది; మెట్టలంతా దాదాపు మాగాణి అయిపోయాయి. చెరువులన్నీ సాగు భూములయ్యాయి. పెరిగిపోయిన ఈ విస్తీర్ణానికంతా నేటి వ్యవస్థ నీటిపారుదలను అందించలేకపోతున్నది. కాల్వల క్రింద దగ్గరగావున్న భూములు సాగైన ఒకటి రెండు నెలలకు కాని చివరి భూముల సాగు సాధ్యం కావడంలేదు, సాగైన తర్వాతకూడా నీరు అందక కలవులు పట్టిపోవడమో, ఎండిపోవడమో జరిగి, రైతులు నష్టపడిపోతున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో సోమశిల రాకపోయినా, డెల్టాలో పారుదల వ్యవస్థను పునర్వ్యవస్థీకరించవలసిన అవసరం ఎంతైనా వుండింది. దీనినిగూర్చిన ఆలోచనకూడా పి శర్మ్లు డి.లో ఎల్ గాలంగావుండి రైతులు మరి ఆ ఆలోచనేనందువల్ల, ఒత్తిడి తెస్తేనేకదా ఏదైనా చేయని స్థితిలో ప్రభుత్వం వున్నందువల్ల ఆ ఆలోచనలు ఆలోచనలుగానే వుండిపోయాయి ఇప్పుడు ఆ ఆలోచనలు కార్యరూపానికి రావలసిన విధి ఏర్పడింది. డెల్టాలో పారుదల వ్యవస్థ ఆధునికీకరణంకాకుండా సోమశిల పూర్తి అయ్యా దాని ప్రయోజనం పూర్తిగా పొందే అవకాశముండదు మన పెద్ద ప్రాజెక్టులన్నీ విఫలమవుతున్నది అక్కడే. డ్యాం నిర్మాణం పూర్తి అవుతుంది; కాల్వలు వగైరాల త్రవ్వకం వెనుకబడిపోతుంది. డ్యాంలో నీరున్నా, అది సాగుకు ఉపయోగపడదు. అటువంటి స్థితి సోమశిలకు పట్టకూడదని మా కోర్కె. డ్యాం నిర్మాణం పూర్తియ్యేనాటికి, దాని పారుదల ప్రాంతమంతా కూడా అభివృద్ధిచెందాలి; ప్రతినీటిబొట్టు మొదటిరోజునుండి సద్వినియోగం అయ్యేట్లువుండాలి.

అట్లా జరగాలంటే డెల్టా పారుదల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం వెంటనే చేపట్టబడాలి. 1981 లోగా సోమశిలతో బాటు ఇదీ పూర్తికావాలి. దానికి అవసరమైన పరిశీలన, పథకము, నిధుల కేటాయింపు జరగాలని మా అభిలాష. ఈ పథకానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వగలదని, ఈ బడ్జెటులోనే దీనికి లాంఛనంగానైనా కొంత కేటాయింపు చేయగలదని ఆశిస్తున్నాము ★

# దివ్యపురుషుల బండారం బయటపడ వెయ్యాలి!

గూడూరు 'దివ్యపురుషుడు' చేసిన దగాను గూర్చి (సెప్టెంబరు 29) వివరించారు. అట్లాంటి 'దివ్యపురుషుల'కు పుట్టినిల్లు ఈ పవిత్ర భారతావని. దొంగతనాలు, మోసాలేకాదు; ఇంకా ఘోరాలు చేసేవారుకూడా ఉన్నారు. ఒకసారి ఒక యూనివర్శిటీ ప్రొఫెసరు, ఆయన సతీమణి సంతానంకోసం ఒకానొక దివ్యపురుషుణ్ణి శరణుజొచ్చారు. ఆయన వాళ్ళను నేర్పుగా మోసగించి, ప్రొఫెసరు సతీమణిని మానభంగం చేశాడు. అంతటితో ఆగకుండా ఆ సెక్సు ఫోటోలతో ప్రొఫెసరును బ్లాక్‌మెయిల్ చేయిండాడు కాని ఆ ప్రొఫెసరు ధైర్యంగా పోలీసు రిపోర్టు యిచ్చి, శ్రీవారిని శ్రీకృష్ణ జన్మస్థలానికి సాగనంపించాడు.

మన పుణ్యభూమిలో ఇట్లాంటి సంఘటనలు కోకొల్లలు. జనం మోసపోతూనే ఉంటారు, నమ్ముతూనే వుంటారు. ఈ 'దివ్యపురుషుల్ని' విశ్వసించడం మహాపాపమనే భావం విద్యావంతుల్లోను, కడకు శాస్త్రవేత్తల్లో సైతం వుంది, చిత్రమేమిటంటే అని అబ్బాయినా 'అష్టాంగ' అని పాగొట్టగలమని చెప్పుకునే ఈ దివ్యపురుషులు, తమకు జబ్బుచేస్తేమాత్రం మంత్రం వేసుకోరు డాక్టరు వద్దకు పరుగెత్తుతారు. అంత అదే డాక్టర్లకు ఈ బాబాలు, అమ్మల మహత్తుమీద ఎనలేని నమ్మకం!

బాబాలు, అమ్మలు, స్వాములలో కొందరు మోసగాళ్ళు కావచ్చు; కాని అందరూకాదు- అని కొందరంటారు. ఐతే ఎవరు మోసగాళ్ళో, ఎవరు మంచివాళ్ళో తెలియాలిగదా? ఊరకే తెలుసుకునేందుకు కాదు, సమాజానికి వీళ్ళవల్ల జరుగుతున్న హానిని దృష్టిలో పెట్టుకొని. ఒక యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ఒకానొక బాబా 'బాబా'గార్ని సవాలుచేసి. 'అమ్మమ్మ'! బాబాగార్నే, సాక్షాత్తూ శ్రీకృష్ణపరమాత్ముడ్ని దర్శింపచేయగలరా?' అని నానా వాక్కులన్నారు. సవాలువేసిన వ్యక్తి చిత్తశుద్ధి కల్గినవాడు, మహామేధావి.

### మేము - మీరు

ఈ పరిస్థితుల్లో ఈ దివ్యపురుషుల బండారం బయటపెట్టడానికి ఒకేఒకమార్గం ఉంది. వాళ్ళవల్ల మోసపోయినవాళ్ళు చాలామంది ఉంటారు. వాళ్ళలో కొందరైనా బయటపడి తమ అనుభవాల్ని వెల్లడించాలి. అందుకు పత్రికలు, రేడియో వగైరాలు సహకరించాలి

నెల్లూరు —డాక్టర్ ఐ. రాజగోపాలరెడ్డి ★

### పేజీల సవరణ

ఈ సంచికలోని 7వ పేజీని 5వ పేజీగాను, 9వ పేజీకి చూపిన కొరవలు 7వ పేజీకోను సవరించి చదువుకో ప్రార్థన. —మేనేజరు జ. రై.

మా ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మా మార్గదర్శి, శ్రేయోభిలాషి

## శ్రీ మెట్టా రాజగోపాలరెడ్డి

తాళ్ళపూడి



తే 4-10-78 ది ద్వితీయవర్ధంతి సందర్భమున

ఆయన పవిత్రాత్మకు శ్రద్ధాంజలులు ఘటిస్తున్నాము.

—బంధు మిత్రులు.

# విదేశాలలో మన్ననపొందిన నెల్లూరుజిల్లా దొరపొగాకు

నెల్లూరు జిల్లాలో దొరపొగాకు సాగు ఏటేటా ఇరవై సంవత్సరాల క్రితం ప్రారంభించబడింది 1977-78 నాటికి 70వేల ఎకరాలలో సాగుచేయబడింది. రాపూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి తాలూకాలలో ముఖ్యంగా తేలిక భూములలో ఈ పంట చలామణిలో ఉంది. 12 వేల టన్నుల వరకు సాగిన పొగాకు పంట ఉత్పత్తి అవుతుంది. మనజిల్లా పొగాకు నాణ్యతకు విదేశాలలో కూడా మన్నన పొందివున్నది. ఈ జిల్లాలో ఉత్పత్తి అయ్యే పొగాకు విలువ సుమారు 12 కోట్ల రూపాయలు.

ఈ సంవత్సరం పొగాకు బోర్డువారు విధించిన నిబంధనలవలన సాగు విస్తీర్ణం 40 వేల ఎకరాలుమాత్రమే ఉండవచ్చు. ఈ పంట సాగుకు సుమారు 1400 రూపాయలు ఖర్చవుతుంది. 300 నుండి 400ల కిలోల వరకు దిగుబడి లభిస్తుంది. మార్కెట్ ధరను బట్టి రాబడి ఉంటుంది. సాధారణముగా ఎకరానికి 1000 రూపాయలనుండి 1200ల రూపాయలవరకు నికరాదాయము లభించును.

పొగాకు నారుమళ్ళ పెంపకం చాలా వ్యయప్రయాసలతో కూడుకున్నది. దీనిని నీటివసతులు ఉన్న ప్రాంతాల్లోనే వేయాలి. ఎత్తయిన మళ్ళలో వేయుటమంచిది. నారు మళ్ళు జూలై, ఆగస్టు నెలల్లోనే వేయాలి.

**శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం**
**వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్.**

నాటుటకు మొక్క వయసు 40 నుండి 45 రోజులు ఉండాలి.

వారు పెంపకానికి ఎన్నుకున్నమడిని బాగుగాదున్ని గుల్లచేసి నాలుగడుగుల వెడల్పుగల ఎత్తుమళ్ళుగానూ పల్లపుమళ్ళుగానూ చేస్తారు. ఎకరం నాటుటకి [illegible] కిలోల విత్తనమును పదిరోజులవ్యవధిలో మూడుసార్లుగా చల్లుతారు. మొదటిదఫా విత్తనం చల్లిన వెంటనే ఎత్తునారుమళ్ళపై వరిగడ్డికప్పవేస్తారు. నారుమళ్ళకు అమ్మోనియమ్ సల్ఫేటు ఎరువుగా వాడ్తారు. ప్రతిదినం నారుమళ్ళను మూడుసార్లు తడుపుతారు.

వాతావరణం పొడిగా వున్నంతకాలం నారుమళ్ళకు బూజుతెగుళ్ళు ఆశించవు. ఎక్కువగా వర్షంపడితే మాగుడుతెగుళ్ళు ఉధృతంగా ఉంటుంది. ఈ రోగం సోకిన మొక్కలను ఎప్పటికప్పుడు త్వరగా ఏరి పారేస్తారు. నీళ్ళుచల్లడం ఆపిగాని, జింకు లేక రాగిధాతువులుగల శిలీంధ్రపు మందులను తగిన మోతాదులోచల్లి రోగంప్రబలం కాకుండా చర్యలు తీసుకుంటారు. పొగాకు లద్దెపురుగు నారుమళ్ళను ఆశించి ఆకులను పూర్తిగా తినివేస్తాయి. ఈ పురుగుబెడద చాలాజాస్తిగా ఉంటుంది. దీని నివారణకు ఎండోసల్ఫాన్ మందునుగాని కార్బరిల్ మందునుగాని పిరాక్ ఫాస్ మందునుగాని వాడుతారు.

విత్తనం మొలకెత్తిన 40 దినాలకు నారు తయారవుతుంది. కనీసం మూడు పీళ్ళ ఆకుగలాయి మొక్క పీగానే అమ్మోనియం సల్ఫేటు ఎరువును చల్లుతారు. ఈ ఎరువుకు లేతమొక్క ఎదిగివస్తుంది. ఒక ఎకరం తోట నాటుటకు 8000 ల మొక్కలు కావాలి.

మొక్కలు నాటుటకు ముందు పొగాకు

—కొరవ 9 వ పేజీలో

# శ్రీనాథుని చాటువులుగా చెలామణిలో వున్నవాటిలో సగానికిసగం ఆయనవికావు!

వర్ధమాన సమాజాధ్వర్యాన శ్రీనాథ జయంతికి శ్రీకారం చుట్టి పది సంవత్సరాలు నిండాయి. పదేళ్ళకొకసారి ఈ ఉపన్యాసాలన్నిటినీ సంకలనం చేయించి 'శ్రీనాథ వైజయంతి' పేర ప్రచురించాలని, తద్వారా ఈ జయంతులకొక శాశ్వతత్వం, విస్తృతత్వం కల్గించాలని చాలాకాలంగా సంకల్పం. దానికివ్వాడు జయంతి కర్త శ్రీ వై. వి. రెడ్డి రూపకల్పన చేసుండాలి. కానీ ఎందువల్లనో ఈసారి అది జరగలేదు. పైసారికైనా ఆ ప్రయత్నం జరుగుతుందో ఏమో, వేచిచూద్దాం.

2 శేదిపురమందిరంలో జరిగిన శ్రీనాథజయంతికి మరొకరకంగా కూడా గ్రహించవచ్చింది. అది తర్వాత ముచ్చటించుకుందాం. ముందు శ్రీనాథజయంతి విశేషాలను వివరిస్తాము—

శ్రీ నేలనూతల శ్రీకృష్ణమూర్తి సభను అధ్యక్షించారు; ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్రశాఖాధ్యక్షులు డాక్టర్ బి. రామరాజుగారు ఉపన్యసించి, శ్రీ వై. వి. రెడ్డి సన్మానం స్వీకరించారు.

రామరాజుగారు శ్రీనాథుని మూర్తిత్వాన్ని స్పృశించి, తర్వాత ఆయన రాజుపల్లి గూర్చిచెప్పి, చివర్న శివరాత్రి మాహాత్మ్య వైశిష్ట్యాన్ని వివరించారు. శ్రీనాథసాహిత్యంలో రామరాజు చేసిన కృషి శివరాత్రి మాహాత్మ్యమే. అతడు మునుపు అది అసమగ్రంగా లభ్యమవుతుండేది. మొదట కాకినాడ ఆంధ్రసారస్వత పరిషత్తుపక్షంగా శ్రీ సా. మూర్తి శాస్త్రిగారు నాలుగు ఆశ్వాసాల శివరాత్రి మాహాత్మ్యం ప్రచురించారు. అందులో చాలాపద్యాలు లేవు; కొన్ని అసంపూర్ణంగా ఉండేవి.

**శ్రీనాథ జయంతిలో**
**డాక్టర్ రామరాజు**


శివరాత్రిమాహాత్మ్యం ఐదు ఆశ్వాసాల సంపూర్ణ గ్రంథాన్ని తొలిసారి వెలుగులోకి తెచ్చింది రామరాజుగారు. ఆయన వ్రాతప్రతులకై తెలంగాణాలో అన్వేషిస్తుండగా, మెదక్ జిల్లాలోని శైవమఠాలలో ఆ గ్రంథం లభించిందట. ఆ రోజుల్లో కొన్ని దౌష్ట్యాలకు, దాడులకు భయపడి చాలామంది తాళపత్ర గ్రంథాలు వగైరా తమ పూర్వీకుల అస్తిపాస్తులను 'నేలగాదుల'లో దాచుకునేవారట. నేలగాదులలోంచి మన పాతగ్రంథం వెలికి. అటువంటిదొక — శంకరప్ప అనే ఆయనవద్ద శివరాత్రి మాహాత్మ్యం సంపూర్ణగ్రంథం రామరాజుగారికి దొరికిందట. అందులో ఐదవ ఆశ్వాసం ఉండడమేకాక, పద్యాలన్నీ సర్వసమగ్రంగాకూడా ఉన్నాయి. అదీ రామరాజుగారు శ్రీనాథ సాహిత్యానికి చేసిన ఉపకారం.

శివరాత్రి మాహాత్మ్యం శ్రీనాథుని స్వతంత్ర గ్రంథం గనుక అందులో ఆయన మౌలికత కన్పడుతుందని, హరవిలాసాది కావ్యాలకన్నా అందులోనే ఆయన ప్రతిభ ప్రతిఫలిస్తుందని; జీవితంలో పొద్దువాలినదశలో — ఏ ఎవరి య్యావపికునో — చేసిన రచన గనుక, అందులో చిన్ననాటిదర్పం, రాజసప్రవృత్తి ఎక్కువగాలేవని రామరాజు అన్నారు. ఆ కావ్యంలోని చాలాపద్యాలుచదివి, శ్రీనాథుని శైలీప్రాగల్భ్యాన్ని సోదాహరణంగా వివరించారు.

శ్రీనాథునిలో గొప్ప వైరుధ్యాలు కనిపిస్తాయి. తెలుగు వాఙ్మయంలో ఆయనవలె రాజసం కల్గినవారు, సమస్త భోగాలూ అనుభవించినవారు మరొకరు కనపించరు. అంత అనుభవించి, అంత దీనంగామరణించినవారూ మరొకరు లేరు. శ్రీనాథుడు పచ్చి పోకిరి, పచ్చి శృంగారి అని కొందరు అన్నారు; మరికొందరేమో ఈశ్వరార్పణ కళాశీలుడన్నారు. ఆయన రచనల్లోని శృంగార వర్ణనలను ఈనాటి సామాజిక మర్యాదలతో పోల్చుకోకూడదు —అన్నారు రామరాజుగారు.

శ్రీనాథుని చాటువులుగా చెలామణి అవుతున్న వాటిలో సగానికిసగం ఆయనవికావని; శ్రీనాథునిశైలి, పదాలపొందిక, భావవిన్యాసం, మూర్తిసాక్షాత్కరించే విధానం ఆయనకే ప్రత్యేకమని; వనలేంపద్యంఏది శ్రీనాథుడు రాసిందే; చాటువుల్లో దాదాపు సగం వనలేవి; అవన్నీ ఆయనవి కావని ఒక్క మాటలో తేల్చేశారు రామరాజుగారు. శ్రీనా

—కొరవ 9 వ పేజీలో

అయినప్పటికీ, మార్కెట్లో పేరెన్నికగన్న బ్రాండు బ్యాటరీల ధరలోనే దొరుకుతుంది.
తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో కూడా లీక్ కాకుండా, తడి తగిలినా పాడవకుండా వుండేందుకు గాను లోహపు కవచం.
ఎలక్ట్రానిక్ యంత్రంతో, ఫ్యాక్టరీనుంచి బయటకు వచ్చే ముందే పరీక్షింపబడినది.
మీ టేప్ రికార్డర్, రికార్డ్ ప్లేయర్, మల్టీ బ్యాండ్ ట్రాన్సిస్టర్ కోసం.
కొత్త నిప్పో సూపర్ బ్యాటరీ
National
సాంకేతిక నైపుణ్యం, జపాన్ దేశపు నేషనల్ వారిది.
నిర్మాత : ఇండో నేషనల్.

## నెల్లూరు ముచ్చట్లు
విమర్శకుడు

### మంత్రులు

ఈ వారం మంత్రుల దండు దండిగానే ఉంది. రెవిన్యూమంత్రి శ్రీ ఎస్. జనార్దన రెడ్డి 9 తేది వస్తున్నారు. సాయంకాలం 6 గంటలకు టౌనుహాల్లో ఎం. ఎల్. ఏ. శ్రీ నెల్లూరు శ్రీరామమూర్తి సన్మానం; డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతంచే ఆ సభను శ్రీ జనార్దనరెడ్డి ప్రారంభిస్తారు; డాక్టర్ ఉ. వే. మాలకొండారెడ్డి, డాక్టర్ గుర్రం భానుమూర్తి (రసిక్) ఉపన్యసిస్తారు. దీని ముందు, రీడింగ్‌రూములో బాలకృష్ణారెడ్డి స్మారకసంఘ సమావేశం; తర్వాత మైపాడులో గ్రంథాలయ భవన ప్రారంభోత్సవం.

10 తేది ఉదయం బుచ్చిరెడ్డిపాలెంలో పంచాయితీ భవన ప్రారంభోత్సవం. సాయంత్రం టౌనుహాల్లో నెహ్రూ కల్చరల్ సెంటర్ సభ తర్వాత అనుమ సముద్రం పేట అక్కడ్నించి ఆత్మకూరు. రాత్రికి పోతారు. మర్నాడు ఉదయం కడప జిల్లా వెళ్తారు.

మహిళా సంక్షేమ మంత్రిణి శ్రీమతి రోడామిస్త్రీ 9 తేది వచ్చి, మైపాడు గ్రామీణ యువ సభలో పాల్గొని వెళ్ళిపోతారు.

కోస్తాంధ్ర అభివృద్ధి మండలి చైర్మన్ శ్రీ వి. వేదాంతరావు 9 తేది అర్ధరాత్రి వస్తారు. మర్నాడు అక్కడ వుంటారు, అక్కడి కార్యక్రమాలింకా నిర్ణయం అయినట్లు లేదు.

పశుపులమంత్రి శ్రీ వి. రామదేవ్ 6 తేది సాయంత్రం వచ్చి, రాత్రి వెంకటగిరి వెళ్ళారు. 6 తేది వెంకటగిరి పాలకేంద్రానికి శంకుస్థాపన చేసి సాయంత్రం తిరుపతి వెళ్ళారు. ఆ పర్యటన వివరాలు, 2, 3 తేదుల్లో శ్రీ జనార్దనరెడ్డి కార్యక్రమాల విశేషాలు విపులంగా పైవారం.

### వెంకటగిరి రీకౌంట్

వెంకటగిరి నియోజకవర్గం శాసనసభ ఎన్నికలో పోలైన ఓట్లను తిరిగా లెక్కించాలని ఓడిపోయిన అభ్యర్థి శ్రీ పాదిరేటి వెంకటస్వామిరెడ్డి హైకోర్టులో వేసిన దావా విచారించి, 19 బూత్‌లకు సంబంధించిన ఓట్లు మాత్రం లెక్కించవలసినట్లు 5 తేది తీర్పు చెప్పారు.

19 బూత్‌లు ప్రత్యేకంగా లెక్కించటమంటే, ఆ నంబర్లు వేర్వేరుగా లెక్కపెట్ట వలసి వుంటుంది. పెద్దపనే!

### ఇందిరా కాంగ్రెస్‌లోకి

వెంకటగిరి మాజీ శాసనసభ్యుడు శ్రీ ఓరేపల్లి వెంకటసుబ్బయ్య, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు మాజీ అధ్యక్షుడు శ్రీ సి. శంకరరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు శ్రీ టి సుబ్బరాజుతో సహా 40 మంది గ్రామ సర్పంచ్‌లు, 20 మంది కాలాణా ప్రముఖులు, 'అప్స-దూత' కాంగ్రెసుకు రాజీనామాలిచ్చి, ఇందిరమ్మ కాంగ్రెసులో చేరేందుకు నిశ్చయించుకొన్నారట. అప్పుడే తమ దరఖాస్తులను రాష్ట్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికి సమర్పించారట.

ఓరేపల్లి ఇం. కాం. చేరటమంటే, రాజాల ప్రవేశానికి నాంది అన్నమాట! జిల్లాలో కాంగ్రెస్ క్రమంగా పాత రూపానికే వస్తున్నది!

### బిట్ 2 స్టే!

బాలాజీనగర్, ఎ. సి నగర్ వగైరా బిట్ 2 పంచాయితీ ప్రాంతాలను మునిసిపాలిటీలో చేర్చకూడదంటూ బాలాజీ నగర్ 'మిత్రమండలి'వారట, హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చారు. 1 తేది నుంచి మునిసిపాలిటీలో కలవాల్సిన ఆ ప్రాంతాలకు వస్తే పాత పంచాయితీయే గతి అయింది.

ఈ ఉత్తర్వు వేదాయపాళెం, కొండాయపాళెం ప్రాంతాలకుకూడా అన్వయిస్తుందో ఏమో తెలియదు.

### కొత్త ఎస్. పి.

కొత్త ఎస్. పి. శ్రీ పి. రాములు ఈరోజు వచ్చారు. పాత ఎస్. పి. శ్రీ అప్పాల్‌సింగ్‌ను అనంతపురం ట్రెయినింగ్ కాలేజికి వేశారు కానీ ఆయన వెళ్ళలేదు; సెలవు పెట్టారు.

కొత్త ఎస్. పి. మీద మోయలేనంత భారంవుంది. శాంతిభద్రతల విషయంలో మొనతెత్తుకోవల్సినట్లుంది పరిస్థితి.

డి వై. ఎస్. పి. శ్రీ రంగప్ప కాళహస్తికి ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. రంగప్ప లౌకికమైన అధికారి, స్నేహపాత్రుడు. ఆయన స్థానంలో కాళహస్తినుంచి శ్రీ ఎ. రామమోహన్‌రావు వస్తున్నారు.

### కొత్త ప్రిన్సిపాల్

వి. ఆర్. డబ్ల్యు. కాలేజి ప్రిన్సిపాల్‌గా కుమారి ఎం. వి. రంగమ్మ 2 తేది వచ్చి చార్జితీసుకున్నారు. సమర్థురాలనుకుంటాము.

వి. ఆర్. డబ్ల్యు. కాలేజి విద్యార్థియూనియన్ ఎన్నికలు 22 తేది నిశ్శబ్దంగా జరిగిపోయాయి. కుమారి డి. ప్రతిభ అధ్యక్షురాలుగా, కుమారి వై. రేఖ కార్యదర్శినిగా, కుమారి పి. వి. వి. కన్యాకుమారి, కుమారి వి. సుహాసిని సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

### ఉత్త చెక్కులు!

మొన్న 2, 3 తేదులలో మంత్రి జనార్దనరెడ్డిగారిచేత వెంకటాచలం, వెంకటేశ్వరపురం వగైరాచోట్ల కొన్ని లక్షల రూపాయల అప్పుల చెక్కుల రూపంలో పేదవారికి పంపకం చేయించారు.

కాని బిడాయిస్తే ఇచ్చిన చెక్కులను అప్పుడే వాపస్ తీసుకున్నారట. డబ్బు మంజూరు కాకుండా చెక్కులివ్వటమే దానికి కారణమన్నారు. ఇది మంచిపద్ధతికాదు. మంజూరు తర్వాతనే పంపకం చేయించకూడదా, మునిగిపోయిందేముంది?

### జె. పి. జన్మదినం

జయప్రకాష్ నారాయణ్ జన్మదినం 11 తేది టౌనుహాల్లో జరుగుతుంది. బరోడా డైనమైట్ కేసు ప్రముఖుడు శ్రీ సి. జి. కె. రెడ్డి, ప్రతిపక్షనాయకుడు శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి పాల్గొంటారట.

### మరణం

శ్రీ చతుర్వేదుల సత్యగోపాలకృష్ణమూర్తి (64) 1 తేది మరణించాడు. వీరు సంస్కృత కళాశాల కమిటీ కార్యదర్శిగా పాతికేళ్ళు సేవచేశారు. ఆంధ్రసభ స్థాపక సభ్యులు, వీరికి భార్య, తొమ్మిదిమంది పిల్లలు వున్నారు. న్యాయవాది శ్రీ చతుర్వేదుల శ్రీరామమూర్తి వీరి కుమారుడే.

### నెల్లూరు బజారు

| | | |
|---|---|---|
| మొలగొలకులు | పుట్టి | 1010-00 |
| ఐ. ఆర్. 20 | | 876-00 |
| 2508 | | రూ 800 నుండి 850-00 |

★

### (మొదటిపేజీకొరవ)

పోతారో ఆ పిడతల రంగారెడ్డి, చొక్కారావు ప్రభృతులకే ఇష్టాలు అయినతో చేతులు కలిపి, చెన్నారెడ్డి ప్రభుత్వంమీద ధ్వజమెత్తవచ్చునని రాజకీయ పరిశీలకులు వూహిస్తున్నారు. అంటే వెంగళరావుగారి కాంగ్రెసు, జనతాపార్టీలు చెన్నారెడ్డి వ్యతిరేకంగా ప్రారంభించబోయే ఉద్యమంలో ఏకం కాబోతున్నారని భావం. ఆ పరిణామం ఇందిరా కాంగ్రెస్‌లోని కొందరిని ఆకర్షించవచ్చునని వీరు ఆశిస్తున్నారు కాని, అది అసంభవం కావచ్చు.

సికిందరాబాదు, సిద్దిపేట లోక్‌సభ ఎన్నికలు డిసెంబరు ఆఖరులోనో జనవరి ప్రారంభంలోనో జరగవచ్చు. సికిందరాబాదు స్థానానికి అన్నిపార్టీల అభ్యర్థిగా శ్రీమతి లక్ష్మీకాంతమ్మ నియామకం కావచ్చునంటున్నారు. అంటే స్వర్ణసింగ్ కాంగ్రెసుకూడా ఈమెనే బలపరచవచ్చునని వూహిస్తున్నారు. సిద్దిపేట సీటును స్వర్ణసింగ్ కాంగ్రెసుకు ఇస్తారట.

ఇదిట్లావుంటే జనతా శాసనసభపార్టీలో లుకలుకలు బయటపడేటట్టున్నాయి. శాసనసభ పార్టీనాయకుడుగా శ్రీ గౌతు లచ్చన్నకు వ్యతిరేకంగా సంతకాల ఉద్యమం ప్రారంభమైనట్లు, ఇప్పటికి 42 సంతకాలు సేకరించినట్లు ఒకవార్త. ★


నూతన సంవత్సర ప్రవేశ హృదయపూర్వక ధన్యవాదములు

# హోటల్ అనురాగ్

వి. ఆర్. కాలేజి ఎదుట, నెల్లూరు-3.




నెల్లూరు విచ్చేసినపుడు
"భాస్కర్" లో ఆరగించి
"అనురాగ్" లో శయనించి
ఆకలి అలసట తీర్చుకొని
స్వగృహ తృప్తితో ఆహ్లాదించండి.
మా ఆదరాభిమానులకు, శ్రేయోభిలాషులకు,
ఖాతాదారులకు ఇవియే మా వందనములు.
11-10-78 విజయదశమిరోజుతోటి మొదటి సం॥
దిగ్విజయ సేవచేసి రెండవ సం॥ ప్రవేశమునకు
ఉరకలు వేయుచున్నామని మనవి.

సర్వదా మీ దీవెనలు కాంక్షించు
హోటల్ అనురాగ్ బృందము

గమనిక : 11-10-78 తేది నాడు మా ఆవరణలో భాస్కర్ శాకాహార భోజన ఫలహారాల శాల ప్రారంభం. రుచికి శుచికి ఆదర్శ పాకశాల.


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A. P.)